::: " శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం " :::

::: రచన :- శ్రీ తొళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 16.09.2021 :::

::: గానం :- పద్మవిభూషణ్ – శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం :::

01. పల్లవి : గోవిందా నే నిట్టివాఁడ గురుతు నిన్నెఱిఁగీనా ।
ఈ విన్నప మిది నాది ఇంకా నీ చిత్తము ॥ ॥ గోవిందా ॥

02. చరణం: పొలఁతుల భావమనే భూతము సోఁకినవాఁడు ।
తలఁకక తన మేను తా నెఱిఁగీనా ।
మలసి యౌవనపు ఉన్మాద మెత్తినట్టివాఁడు ।
వెలయ సన్మార్గము వివేకించీనా ॥ ॥ గోవిందా ॥

03. చరణం: మించుల సంపదల వుమ్మెత్తకాయఁ తిన్నవాఁడు ।
అంచల గురువు దైవమని యెంచీనా ।
పంచల కర్మమనేటి బలునావ ఎక్కినవాఁడు ।
చెంచలానఁ పొందక చక్క నడచీనా ॥ ॥ గోవిందా ॥

04. చరణం: మాయల సంసారమనే మంకు వట్టినట్టివాఁడు ।
చాయకు బుద్ధి చెప్పితే సమ్మతించీనా ।
ఈయెడ శ్రీ వేంకటేశ ఇంతట నన్నుఁ గాచితి ।
నీ అధీనమైనవాఁడు నేరమి సేసీనా ॥ ॥ గోవిందా ॥

- - -